# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 268 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 20 డిసెంబర్ 2025




## బంగ్లాదేశ్‌లో అదుపు తప్పుతున్న పరిస్థితులు

- తమ పౌరులకు అలర్ట్ జారీ చేసిన అమెరికా
- ఇంక్విలాబ్ మంచ్ నేత హాదీ మృతితో బంగ్లాదేశ్‌లో హింస
- భారత వ్యతిరేకిగా ముద్రపడ్డ హాదీ
- తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అమెరికా
- బ్రిటన్ కూడా ట్రావెల్ అడ్వైజరీ జారీ
- శనివారం జరగనున్న హాదీ అంత్యక్రియలు, భారీగా ట్రాఫిక్ జామ్ అవకాశం
- దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితి

## టీ పార్టీలో సరదా ముచ్చట్లు

- వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను
- మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ
- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ–జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అలసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య





## ఈడీ దూకుడు

- బెట్టింగ్ యాప్స్ కేసు... క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ
- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1Ibet మనీలాండరింగ్ కేసులో చర్యలు

# ప్లాన్ బీ దిశగా కాంగ్రెస్ అడుగులు

- మూడు విడతల్లో 12వేల 726 స్థానాలకు ఎన్నికలు జరిగాయి
- ఈ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గట్టి నమ్మకం పెట్టుకుంది
- కచ్చితంగా పంచాయతీల్లో వార్వన్సైడే అని డిసైడ్‌అయిపోయింది
- 90 శాతానికి పైగా పంచాయతీల్లో పాగా వేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లింది
- మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారట
- ముఖ్యంగా వృద్ధులకు అందజేసే పెన్షన్ పెంపు, రైతు భరోసా నిధులను మరోసారి విడుదల చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నారట
- ఈలోగా అర్బన్ ప్రాంతానికి సంబంధించిన మున్సిపల్ ఎన్నికలను పూర్తిచేయాలని ఆలోచనలో ఉందట



హైదరాబాద్

ప్రభుత్వంలో ఉన్నాం..పైగా జూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో గెలిచాం. ఇదే మంచి మూమెంట్ అంటూ ఎట్టకేలకు అన్ని అడ్డంకులు దాటుకుని.. పంచాయతీ పోల్స్ పెట్టింది కాంగ్రెస్ సర్కార్. మూడు విడతల్లో 12వేల 726 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గట్టి నమ్మకం పెట్టుకుంది. కచ్చితంగా పంచాయతీల్లో వార్వన్సైడే అని డిసైడ్‌అయిపోయింది. 90 శాతానికి పైగా పంచాయతీల్లో పాగా వేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లింది.సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలంతా పంచాయతీ సమరంలోనే మునిగిపోయారు. మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ సానుభూతి పరులు గెలిస్తే కలిగే లాభాలను నేతలకు వివరించారు. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటితే.. - మిగతా3లో



## ప్రజావాణి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్

- మల్లు భట్టి విక్రమార్క
- బేగంపేట ప్రజాభవన్‌లో రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవం
- ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న మల్లు భట్టి విక్రమార్క
- ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ

హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బేగంపేటలోని ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవానికి - మిగతా3లో

## తెలంగాణలో మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్

- డీజీపీ ఎదుట లొంగిపోయిన 41 మంది మావోయిస్టులు
- కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి లొంగుబాటు
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యుల లొంగుబాటు
- మావోయిస్టుల వద్ద 24 తుపాకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు



హైదరాబాద్

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారు. మావోయిస్టుల నుంచి పోలీసులు 24 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. వివిధ దళాల్లో పనిచేస్తున్న మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు కామారెడ్డి జిల్లా వాసి ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్, మంచిర్యాలకు చెందిన కనికారపు ప్రభంజన్ కాగా మిగతా వాళ్లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని - మిగతా3లో



## తమిళనాడులో ముసాయిదా 'సర్' ఓటర్ల జాబితా ప్రచురణ..

- 97 లక్షల మంది ఓటర్లు తొలగింపు
- 66,44,881 మంది ఓటర్లు బదిలీ
- 3,39,278 మంది ఓటర్లు పలు ప్రదేశాల్లో నమోదు
- 26,94,672 మంది ఓటర్లు మరణించినట్లుగా జాబితా

## అలాంటి ఒప్పందమేదీ జరగలేదు

- నాకు తెలిసినంతవరకు పార్టీ అధిష్ఠానం నాకే అనుకూలంగా ఉంది
- సీఎం పదవిని ఇద్దరు వ్యక్తులు 2.5 ఏళ్ల చొప్పున పంచుకోవాలనే ఒప్పందమేదీ జరగలేదు'
- కర్ణాటకలో సీఎం మార్పుపై సిద్ధరామయ్య

# మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా

- నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం
- రామోజీ ఫిల్మ్‌సిటీకి రాష్ట్రపతి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ప్రెసిడెంట్
- లక్ష్యాలు సాధించే దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఉండాలి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు
- 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది



హైదరాబాద్

పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. నియామకాల విషయంలో సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయన్నారు. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైందని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ల విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. లక్ష్యాలు సాధించే దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఉండాలని సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరమని రాష్ట్రపతి అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతోంది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా మాట్లాడారు. భారత వృద్ధిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పారదర్శక ఉద్యోగ భర్తీ విధానాల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశంలోనే అత్యంత నమ్మకమైన - మిగతా3లో

# టీ పార్టీలో సరదా ముచ్చట్లు

వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు.

ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ–జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు. అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని



మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి

### విపక్షాల హాజరుకు కారణం ఏమిటంటే?

విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

### మహిళా న్యాయవాదిపై పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపులు..

# సీసీటీవీ ఫుటేజ్ కోరిన సుప్రీంకోర్టు

లక్నో: ఒక క్లయింట్‌కు సహాయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మహిళా న్యాయవాదిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఆమెను శారీరకంగా హింసించడంతో పాటు లైంగికంగా వేధించారు. ఆ మహిళా లాయర్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఆ పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను అత్యున్నత న్యాయస్థానం కోరింది. డిసెంబర్ 3న అర్ధరాత్రి దాటిన తర్వాత మహిళా న్యాయవాది ఒక క్లయింట్‌కు సహాయంగా ఉత్తరప్రదేశ్ నోయిడా సెక్టార్ 126లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. తీవ్రంగా గాయపడిన క్లయింట్ వినయ్ సింఘాల్ ఫిర్యాదుపై తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె పట్టుబట్టింది. కాగా, ఆ సమయంలో డ్యూటీలో ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో పాటు పోలీసులు ఆ మహిళా న్యాయవాదిని అక్రమంగా నిర్బంధించారు. అర్ధరాత్రి 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆమెను శారీరకంగా హింసించారు. లైంగికంగా వేధించారు. మహిళా లాయర్ ధరించిన నల్లకోటును చించారు. రహస్య



వీడియో రికార్డర్ కోసం ఆమె దుస్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తన శరీరాన్ని తాకి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపించింది. అంతేగాక ఆ మహిళా లాయర్ మెడపై పోలీస్ అధికారి పిస్టల్ ఉంచాడు. ఆమె మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్ చెప్పాలని బలవంతం చేశాడు. లేకపోతే 'నకిలీ ఎన్‌కౌంటర్'లో చంపుతానని బెదిరించాడు. మహిళా న్యాయవాది, క్లయింట్ మొబైల్స్ ఫోన్స్‌లో రికార్డ్ చేసిన వీడియో ఆధారాలను బలవంతంగా పోలీసులు డిలీట్ చేసినట్లు ఆమె పేర్కొంది. మరోవైపు సుమారు 14 గంటల పాటు పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలు, లైంగిక వేధింపులు అనుభవించిన ఆ మహిళా న్యాయవాది సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తన ప్రాణానికి, స్వేచ్ఛకు ముప్పు వాటిల్లినట్లు ఆరోపించింది. ఈ విషయంలో కోర్టు ప్రత్యేక జోక్యాన్ని కోరింది. కాగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. సెక్టార్ 126 నోయిడా పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్‌ను జనవరి 7 లోపు సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించింది. ఆ వ్యవధికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ తొలగించకుండా చూడాలని నోయిడా పోలీస్ కమిషనర్‌కు సూచించింది.

### తలసీమియా చికిత్సకోసం వెళ్తే హెచ్ఐవీ సోకింది..

# రక్త మార్పిడితో ప్రమాదంలో చిన్నారుల జీవితాలు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తలసీమియా తో బాధపడుతున్న ఐదుగురు చిన్నారులు చికిత్స కోసం వెళ్లగా.. వైద్యుల నిర్లక్ష్యం ఆ పిల్లలకు జీవితాన్నే లేకుండా చేసింది. చికిత్సలో భాగంగా వైద్యులు ఆ చిన్నారులకు హెచ్ఐవీ సోకిన రక్తం ఎక్కించారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. సత్నాకు చెందిన కొందరు చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారు. తల్లిదండ్రులు వారిని సత్నాలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పిల్లల్ని పరీక్షించిన వైద్యులు వారికి రక్తమార్పిడి చేశారు. 150 మందికి పైగా దాతల నుండి సేకరించిన రక్తాన్ని మూడు వేర్వేరు బ్లడ్ బ్యాంక్స్ నుంచి తీసుకొచ్చి చిన్నారులకు ఎక్కించారు. ఈ రక్తమార్పిడితో చిన్నారులకు ప్రాణాంతక హెచ్ఐవీ బారిన పడ్డారు. రక్తం ఎక్కించిన కొన్ని రోజులకే చిన్నారులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో వారికి రక్త పరీక్షలు చేయగా హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణఅయింది. రిపోర్ట్స్ చూసి తల్లిదండ్రులు



ఒక్కసారిగా షాక్ అయ్యారు. కుటుంబ సభ్యుల్లో ఎవరికీ ఈ వ్యాధి లేకపోయినా.. పిల్లలకు సంక్రమించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, వ్యాధి సోకిన సూది వాడటంగానీ లేదంటే కలుషిత రక్తాన్ని ఎక్కించడం ద్వారాగానీ ఈ వ్యాధి సంక్రమించి ఉండవచ్చని సత్నా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ దేవేంద్ర పటేల్ తెలిపారు. తలసీమియాతో బాధ పడుతున్న ఈ ఐదుగురు పిల్లలకు అనేకసార్లు రక్తమార్పిడి చికిత్స జరిగినట్లు గుర్తించారు. ఇక ఈ ఘటనపై ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జ్, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను విధుల నుంచి సస్పెండ్ చేసింది. సత్నా జిల్లా ఆసుపత్రి మాజీ సివిల్ సర్జన్‌కు షోకాజు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై లిఖితపూర్వక వివరణ సమర్పించాలని ఆదేశించింది. అంతేకాదు, వివరణ సంతృప్తికరంగా లేకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, సత్నా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఏడాది మార్చి నెలలో తొలి హెచ్ఐవీ పాజిటివ్ కేసు నమోదైంది. మార్చి 20వ తేదీన 15 ఏళ్ల తలసీమియా పేషంట్‌కు హెచ్ఐవీ పాజిటివ్ వచ్చింది. మార్చి 26 నుంచి 28 వరకు మరో ఇద్దరు చిన్నారులకు హెచ్ఐవీ పాజిటివ్ వచ్చింది. ఏప్రిల్ 3వ తేదీన మరో కేసు నమోదు అయింది. ఇలా మొత్తం ఐదుగురు చిన్నారులు హెచ్ఐవీ బారిన పడ్డారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల జీవితాలతో వైద్యులు ఆటలాడుతున్నారంటూ మండిపడ్డారు.

# 'అలాంటి ఒప్పందమేదీ జరగలేదు'
# సీఎం పదవిపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య..!

కర్ణాటకలో సీఎం మార్పుపై సందిగ్ధత ఇంకా కొనసాగుతూనే ఉంది. త్వరలో కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందని, డీకే శివకుమార్ సీఎం అవుతారని డీకే వర్గం ప్రచారం చేస్తుండగా.. సీఎం మార్పు జరిగే అవకాశం లేదని, పూర్తిగా ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య సంకేతాలు ఇస్తున్నారు. ఈ విషయంపై ఆయన తాజాగా మరోసారి స్పందించారు. అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం పదవి షేరింగ్‌కు సంబంధించి నాడు (అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత) ఎలాంటి ఒప్పందం జరగలేదని చెప్పారు. 'నేను ఇప్పటికే ఒకసారి ఐదేళ్లు సీఎం పనిచేశాను. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యాను. నాకు తెలిసినంతవరకు పార్టీ అధిష్ఠానం నాకే అనుకూలంగా ఉంది. సీఎం పదవిని ఇద్దరు



వ్యక్తులు 2.5 ఏళ్ల చొప్పున పంచుకోవాలనే ఒప్పందమేదీ జరగలేదు' అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ప్రతిపక్షాల కామెంట్స్‌కు స్పందనగా.. ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య చెప్పడం గత నాలుగు రోజుల్లో ఇది రెండోసారి. గత మంగళవారం కూడా ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల కామెంట్స్‌కు స్పందిస్తూ.. 'ఇప్పుడు మళ్లీ చెబుతున్నా. ప్రస్తుతం నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఇక ముందు కూడా నేను ముఖ్యమంత్రిగా ఉంటా' అని వ్యాఖ్యానించారు. కాగా సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్య వివాదం చాలారోజులుగా కొనసాగుతోంది. ఈ విషయం హైకమాండ్ సైతం జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చింది. అయినా ప్రయోజనం లేదు. సీఎం మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతూనే ఉంది.

## బంగ్లాదేశ్‌లో అదుపు తప్పుతున్న పరిస్థితులు...



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాడికల్ సంస్థ ఇంక్విలాబ్ మంచ్ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతితో దేశవ్యాప్తంగా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రిటన్ తమ దేశ పౌరులకు కీలక హెచ్చరికలు జారీ చేశాయి. అప్రమత్తంగా ఉండాలని, పెద్ద సభలు, ప్రదర్శనలకు దూరంగా ఉండాలని సూచించాయి. తీవ్ర గాయాలతో సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హాదీ, ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి శుక్రవారం కన్నుమూశాడు. ఈ విషయాన్ని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ గురువారం రాత్రి అధికారికంగా ధృవీకరించారు. హాదీ మృతదేహం శుక్రవారం సాయంత్రం ఢాకాకు చేరుకోనుందని, శనివారం జాతీయ పార్లమెంట్ భవనం ముందు అంత్యక్రియల ప్రార్థనలు జరిగే అవకాశం ఉందని ఢాకాలోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఈ కారణంగా దేశవ్యాప్తంగా భారీ నిరసనలు, ప్రదర్శనలు జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. శాంతియుతంగా తలపెట్టిన కార్యక్రమాలు కూడా హింసాత్మకంగా మారవచ్చని, కాబట్టి అమెరికా పౌరులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరింది. బ్రిటన్ విదేశాంగ కార్యాలయం కూడా తమ పౌరులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు ఎక్కువగా నమోదవుతున్న చిట్టగాంగ్ కొండ ప్రాంతాలకు వెళ్లవద్దని స్పష్టం చేసింది. అటు, హాదీ మృతికి సంతాపంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం (డిసెంబర్ 20) జాతీయ సంతాప దినంగా ప్రకటించింది. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని నివేదికలు వస్తున్నాయి.

## తమిళనాడులో ముసాయిదా
## 'సర్' ఓటర్ల జాబితా ప్రచురణ..

**చెన్నై:** తమిళనాడులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఆ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు. 66,44,881 మంది ఓటర్లు బదిలీ అయినట్లుగా, 3,39,278 మంది ఓటర్లు పలు ప్రదేశాల్లో నమోదు చేసుకున్నట్లుగా, 26,94,672 మంది ఓటర్లు మరణించినట్లుగా జాబితాలో పేర్కొన్నారు. కాగా, 2025 అక్టోబర్ 27 నాటికి తమిళనాడులో 6.41 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే 'సర్' ప్రక్రియలో 97 లక్షల మందికిపైగా ఓటర్లను తొలగించడంతో ప్రస్తుతం 5.43 కోట్ల మంది ఓటర్లు మిగిలారు. వీరిలో 2.66 కోట్ల మంది పురుషులు, 2.77 కోట్ల మంది మహిళలు, 7,191 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. మరోవైపు 'సర్' ప్రక్రియలో భాగంగా రాజధాని చెన్నైలో అత్యధికంగా 14.25 లక్షల మంది ఓటర్లను తొలగించారు. దీంతో చెన్నై ఓటర్ల సంఖ్య 40.04 లక్షల నుంచి 25.79 లక్షలకు తగ్గింది. 12.22 లక్షల మంది ఓటర్లు బదిలీ అయినట్లు, 1.56 లక్షల మంది మరణించినట్లు, 27,323 మంది ఓటర్లు చిరునామాలో కనిపించలేదని, 18,772 ద్వంద్వ ఓటింగ్ కేసులు ఉన్నట్లు ముసాయిదా ఓటర్ జాబితాలో పేర్కొన్నారు. కాగా, కోయంబత్తూరులో 6.50 లక్షలు, దిండిగల్ జిల్లాలో 2.34 లక్షల మంది ఓటర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. కరూర్‌లో 79,690 మంది ఓటర్లను, కాంచీపురం జిల్లాలో 2.74 లక్షల మంది ఓటర్లను తొలగించారు. మరోవైపు షోలింగనల్లూరు, పల్లవరం నియోజకవర్గాల్లో అత్యధిక సంఖ్యలో ఓటర్ల తొలగింపు నమోదైనట్లు తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారిణి అర్చన పట్నాయక్ తెలిపారు. కొన్ని వర్గాల ఓటర్లను తొలగించినట్లుగా వచ్చిన ఆరోపణలను ఆమె ఖండించారు. ఏ ఓటరు పేరును ఏకపక్షంగా తొలగించలేదని మీడియాతో అన్నారు.

## ఈడీ దూకుడు





అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి. విదేశాల్లో రిజిస్టర్ అయిన '1×బెట్' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

## శబరిమల బంగారం కేసు..
## ఈడీ దర్యాప్తునకు విజిలెన్స్ కోర్టు అనుమతి



శబరిమల అయ్యప్ప ఆలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను ఈడీకి అప్పగించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, అరెస్టైన ఏడుగురు నిందితులకు సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేయనుంది. శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం రావడం సంచలనం రేపింది. దీనిపై ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ప్లాన్ బీ దిశగా కాంగ్రెస్ అడుగులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా జనంలోకి తీసుకెళ్లడంతో పాటు వచ్చే జనరల్ ఎలక్షన్కు ఫైట్ చేయడం ఈజీ అవుతుందనే ఆలోచన చేశారు. అందుకే సీఎం రేవంత్ ఈ ఎలక్షన్ను సీరియస్గా తీసుకున్నారు. జిల్లాల్లోనూ సభలు నిర్వహించడం ద్వారా సర్పంచ్ ఎన్నికల హీట్ పెంచారు.రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి.. పంచాయతీల్లో గెలవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ స్వయంగా సీయం రేవంతే ఉమ్మడి జిల్లాల్లో సభలు నిర్వహించారు. దీంతో నేతలు చాలా సీరియస్ గా తీసుకొని మొదట్లో ఏకగ్రీవం చేసేందుకు ప్లాన్ చేశారు. మొదటి విడత ఎన్నికల్లో 67 శాతం ఫలితాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఆ తర్వాత రెండు, మూడు విడుతల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ..మరింతగా పుంజుకోవడంతో కాంగ్రెస్ ఆలోచనలో పడింది.మొదటి విడతలో 67 శాతం గెలుపొందిన కాంగ్రెస్.. మూడు విడుతలు ముగిసే సరికి 52 శాతానికి పడిపోయింది. అనుకున్న దానికన్నా కాంగ్రెస్ వెనుకబడితే.. బీఆర్ఎస్ ఊహించినదానికన్నా పుంజుకోవడం చర్చనీయాంశంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మంచి ఫలితాలు వచ్చిన గ్రామీణ ప్రాంతంలో..బీఆర్ఎస్ మెల్లమెల్లగా పుంజుకుంటున్నట్లు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఇక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వాయిదా వేసి.. ప్లాన్ బీ అమలు చేసే ఆలోచనలో పడ్డారట కాంగ్రెస్ పెద్దలు. పంచాయతీ ఎన్నికల్లో అనుకున్న విధంగా మంచి రిజల్ట్ వస్తే.. వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని అనుకున్నారట. కానీ 90 శాతం టార్గెట్ పెట్టుకుంటే 50 శాతానికే పరిమితం కావడంతో కాంగ్రెస్ పెద్దలు ఆలోచనలో పడ్డారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం కన్నా.. మరిన్ని



సంక్షేమ పథకాలను అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారట.ముఖ్యంగా వృద్ధులకు అందజేసే పెన్షన్ పెంపు, రైతు భరోసా నిధులను మరోసారి విడుదల చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నారట. ఈలోగా అర్బన్ ప్రాంతానికి సంబంధించిన మున్సిపల్ ఎన్నికలను పూర్తిచేయాలని ఆలోచనలో ఉందట. గ్రేటర్ హైదరాబాద్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను మార్చి, ఏప్రిల్లో నిర్వహించాలని అనుకుంటుందట కాంగ్రెస్ సర్కార్.పంచాయతీ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటమని చెప్తూ మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్..ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఎప్పుడు పెడుతారన్న దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి..అన్ని పార్టీల ఒపీనియన్ తీసుకుని..ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలన్నదానిపై డెసిషన్ తీసుకుంటామని సీఎం చెప్పడం కొసమెరుపు.

# యమపాశాలుగా టిప్పర్లు

**ఖమ్మం :** మణుగూరు, భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రధాన రహదారి పై బొగ్గులారీలు వస్తున్నాయంటే ప్రజలు హడలిపోతున్నారు. లారీల దూకుడు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో అనే ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మణుగూరులో అంతర్గతంగా బొగ్గును సరఫరా చేసే లారీల దూకుడుకు తోడు మణుగూరు ఓసీ, ఓసీ–2 నుంచి బొగ్గును బీటీపీఎస్కు బొగ్గు తరలించే టిప్పర్ల అతి వేగం మిగతా వాహనదారులకు ప్రాణ సంకటంగా మారుతోంది.బొగ్గు టిప్పర్లతో ప్రాణహాని ఉండడమే కాక పర్యావరణం దెబ్బతింటోందనే ఫిర్యాదులు వెల్లువెత్తు తున్నాయి. మణుగూరు టూ ఏటూరు నాగారం ప్రధాన రహదారి అంటేనే వాహన శోధకులతోపాటు, కార్మిక, కార్మికేతర కుటుంబాలు జంకుతున్నాయి. ఓ వైపు గుంతలు.. మరోవైపు వాహనాల రద్దీ. దీనికి తోడు బొగ్గు తరలించే టిప్పర్ల లారీ అతివేగం, డైవర్ల ఇష్టారాజ్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మణుగూరు నుంచి బీటీపీఎస్కు వెళ్లే లారీలు ట్రిప్పుల లెక్కన నడుస్తుండటం తో ఈ లారీలను నడిపే డ్రైవర్లు వేగానికి అడ్డూఅదుపు లేకుండాపోతోంది. మరో వైపు మణుగూరు నుండి బీటీపీఎస్ వెళ్లే ప్రధాన రహదారి నిత్యం ప్రమాదాలకు నెలవుగా మారింది. బొగ్గు లారీల ద్వారా కింద పడే బొగ్గు పెళ్లలు నుజ్జుగా మారి విపరీతమైన దుమ్ము ధూళికీ తోడు లారీల వెనక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు కంటి నిండా బొగ్గు చూర పడడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. లారీలపై టార్పాలిన్లు కట్టడం లేదు. పైగా బొగ్గును కూడా లారీ బాడీకి సమాంతరంగా కాకుండా హెచ్చుగా పోయడం వల్ల మూలమలుపుల్లో బొగ్గు పెల్లలు రహదారిపై పడడంతో తరచూ ప్రమాదాలు జరుగున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మణుగూరు, బిటిపిఎస్ ఈ మార్గంలో రెండు నిమిషాలకో టిప్పర్ చొప్పున బొగ్గు తీసుకుని పరుగులు తీస్తుంటాయి. సీరియల్ పోతుందని.. రోజుకు ఒక్కో టిప్పర్ నాలుగు నుంచి ఐదు ట్రిప్పులు వేయాల్సి రావడం, గంటలోపు గమ్యాన్ని చేరుకోవాలనే ఆతృతతో



డ్రైవర్లు వేగంగా నడుపుతుండడంతో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ మార్గంలో బొగ్గు టిప్పర్లు ఢీకొని అనేక మంది మృతి చెందగా,మరికొందరు తీవ్రగాయాలతో మంచానికే పరిమితమయ్యారు.బొగ్గు తరలించే సమయాన టిప్పర్ల నుంచి బొగ్గు పెళ్లలు రోడ్డుపై పడకుండా పట్టాలను కప్పాల్సి ఉంటుంది. కానీ త్వరగా వెళ్లాలనే ఆత్రుతతో పట్టాలను కప్పక బొగ్గు పెళ్లలు రోడ్డు పై పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అంతేకాక బొగ్గు దుమ్ము ఎగిసిపడు తుండడంతో వెనక వచ్చే ద్విచక్ర వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు. బొగ్గు రవాణా టెండర్లలో విధిగా పట్టాలు పూర్తిగా కప్పాలనే నిబంధన ఉన్నా డ్రైవర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతేకాక నల్లటి దుమ్ము లేస్తుండడంతో శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశముందని తెలిసి కూడా పట్టించుకోకపోవడం గమ నార్హం.కొందరు టిప్పర్ చోదకులు పరిమితిని మించి బొగ్గు లోడును తీసుకెళు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లారీల వేగాన్ని, అధికలోడ్ను నియంత్రించి, సామర్థ్యాన్ని పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. భద్రాద్రి పవర్ ప్లాంట్కు బొగ్గు రవాణా చేసే లారీల డ్రైవర్లకు ఒక్కరికి కూడా లైసెన్స్ లేదని.. మద్యానికి అలవాటుపడి వాహనాలు తోలుతుంటే రవాణాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటే కొంతమేరైనా ప్రమాదాలను నివారించ వచ్చునని, ఆ దిశగా ఆ శాఖ అధికారులు ఇప్పటికైనా బొగ్గు లారీలపై చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా రు.

# సమస్యలతో సర్పంచ్లకు స్వాగతం

**హైదరాబాద్ :** దీర్ఘకాలికంగా గ్రామాలలో సర్పంచ్ పాలకమండలి పరిపాలన లేకపోవడంతో గ్రామాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలలో గ్రామ సర్పంచులు పాలకమండలి సభ్యులు గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యంగా ఉన్నారు. గత సర్పంచులు పాలకమండలి సభ్యులు పదవీకాలం ముగిసిన దగ్గర నుండి గ్రామాలలో సరి అయిన పరిపాలన లేకపోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లు, అభివృద్ధి పథకాలకు ఇచ్చే నిధులు ఆగిపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుబడింది.గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచులు రావడంతో వారికి గ్రామాలలో అనేక సమస్యలు తో పాటు అభివృద్ధి పనులు , కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలను అమలుపరచడంలో కీలకం కానున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం కూడా సర్పంచులు పాలక మండలి సభ్యులు లే గ్రామాల అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కానున్నారు.సర్పంచ్ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధిలో రూపురేఖలు మారనున్నాయి. మండలంలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు పాలకమండలి సభ్యులకు గ్రామాలు స్వాగతం పలుకుతూనే, వివిధ సమస్యలు కూడా స్వాగతం పలుకుతున్నాయి. 31 గ్రామపంచాయతీలలో గత సర్పంచులు పాలక మండలి సభ్యులు పదవీకాలం ముగిసిన తర్వాత, దీర్ఘకాలికంగా గ్రామాలలో పరిపాలన లేక అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించడం, డ్రైనేజీ కాలువలలో కూడికలు తీయించడం , పారిశుధ్య పనులను చేయించడం , విద్యుదీకరణ పనులు, స్వచ్ఛమైన త్రాగు నీటి సౌకర్యం గ్రామాలలో ప్రజలందరికీ కల్పించడం, రైతులకు పంటలు పండించేందుకు సాగునీరు అందించడం, యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలను అందించడం, కొన్ని గ్రామాలలో సరియైన రోడ్లు వసతి లేకపోవడం,గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం, బస్ షెల్టర్ నిర్మించడం, విద్య, వైద్యం, గృహం వసతి పేదలందరికీ అందుబాటులోకి తీసుకురావడం, కొన్ని గ్రామాలలో కోతుల బెడద వంటి సమస్యలు సర్పంచులకు దర్శనమిస్తున్నాయి. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచులు పాలక మండల సభ్యులు స్థానిక రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామ




ప్రజలందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ గ్రామాల ప్రజలు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ తమ పదవీకాలంలో గ్రామాలు రూపురేఖలు , మార్చాలని గ్రామ ప్రజలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని వారిని మనస్ఫూర్తిగా అభినందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిద్దాం.

## మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్

-మొదటిపేజీ తరువాయి

సంస్థలుగా నిలుస్తున్నాయని కొనియాడారు. అభ్యర్థుల నిజాయతీ, సమగ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జెండర్ సెన్సిటివిటీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలని భారత్ కృషి చేస్తోందని, అలాగే వికసిత భారత్–2047 సాధన కోసం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుత సమయంలో భారత్కు అత్యుత్తమ పబ్లిక్ సర్వెంట్లు అవసరం ఉందని చెప్పారు. అలాంటి వారిని నియమించటంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఈ సదస్సు ద్వారా మరింత మెరుగైన విధానాలను అందిపుచ్చుకుంటాయని భావిస్తున్నానని అన్నారు.

**యూపీఎస్సీ ఛైర్మన్ కీలక సూచనలు**

రాజ్యాంగం, పరిపాలన విభాగంలో ఈ సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని యూపీఎస్సీ ఛైర్మన్ డా.అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లను మరింత బలోపేతం చేయటం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. పబ్లిక్? సర్వీస్? కమిషన్లపై నమ్మకాన్ని పెంపొందించటం మనందరి బాధ్యత అని సూచించారు. యూపీఎస్సీ ద్వారా ఒక సెంటర్ ఆఫ్ ఎక్స్లెన్స్ను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. సెంటర్ ఆఫ్ ఎక్స్లెన్స్ ద్వారా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సామర్థ్యం పెంపు, నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. లీగల్?గా సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేపట్టేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

**టీజీపీఎస్సీ పరీక్షలను సక్రమంగా నిర్వహించింది**

26వ నేషనల్ కాన్ఫరెన్స్ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించటం గర్వంగా ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. గతేడాది అన్ని రకాల పరీక్షలను తెలంగాణ పబ్లిక్? సర్వీస్ కమిషన్ దిగ్విజయంగా నిర్వహించిందని కొనియాడారు. సేవా దృక్పథం కలవారిని ప్రతిభ ఆధారంగా, క్యాలెండర్ అనుగుణంగా నియామకాలు చేపట్టాలని సూచించారు. సమయానికి నోటిఫికేషన్లు ఇవ్వటం, పరీక్షల నిర్వహణ, ఫలితాలు ఇవ్వటం ద్వారా పీఎస్సీల పట్ల ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం, యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా రాష్ట్రపతి ముర్ముకు యూపీఎస్సీ ఛైర్మన్ సిల్వర్ ఫిలిగ్రీని అందజేశారు. ఈ సిల్వర్ ఫిలిగ్రీని హైదరాబాద్కు చెందిన కళాకారులు రూపొందించారు. అనంతరం పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న వివిధ రకాల సవాళ్లపై చర్చించారు. వివిధ రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలు, పరస్పర సహకారంపై చర్చ సాగింది.

**నో ఫ్లై, నో డ్రోన్ జోన్**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటన దృష్ట్యా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. నో ఫ్లై, నో డ్రోన్ జోన్గా రాచకొండ సీపీ సుధీర్బాబు ప్రకటించారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా ఉప్పల్ మార్గంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. నాగోల్, ఉప్పల్, సర్వే ఆఫ్ ఇండియా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతున్నాయి.

## తెలంగాణలో మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. కుమురం భీమ్ డివిజన్ కమిటీ కార్యదర్శి, ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలిపారు. మావోయిస్టులు లొంగిపోవడానికి ప్రధాన కారణం 2026 మార్చి 31 వరకు కొత్త ప్రాంతాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయని డీజీపీ తెలిపారు. తెలియని ప్రాంతాలకు వెళ్లడం, నిత్యావసర వస్తువులు సరైన సమయంలో అందకపోవడం, కీలక నాయకులే లొంగిపోతున్న నేపథ్యంలో కిందిస్థాయి మావోయిస్టులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చారన్నారు.

“తెలంగాణ పోలీసుల సమక్షంలో 41 మంది సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన అజ్ఞాత కేడర్లు 24 ఆయుధాలతో లొంగిపోయారు. తీసుకొచ్చిన ఆయుధాల్లో ఒకటి ఎల్?ఎంజీ, 3 ఏకే 47 రైఫిల్స్, 5 ఎస్?ఎల్?ఆర్? రెఫిల్స్, 7 ఇన్?సాస్? రైఫిల్స్, 1 బీజేఎల్? గ్రానైడ్? లాంఛర్, నాలుగు 303 రైఫిల్స్, ఒకటి సింగిల్? షాట్ రైఫిల్స్, 2 ఎయిర్? గన్స్?తో కలుపుకుని మొత్తం 24 ఆయుధాలతో లొంగిపోయారు. అక్టోబర్ 21, 2025 నాడు జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి గారు ఇచ్చినటువంటి పిలుపు మేరకు వీళ్లు ప్రభుత్వం ముందు లొంగిపోయారు” –శివధర్ రెడ్డి, తెలంగాణ డీజీపీ

**కేంద్రం కూడా సాయం చేస్తుంది**

ప్రభుత్వం లొంగిపోయిన వారికి క్యాడర్ ప్రకారం నగదు పరిహారం అందిస్తుందని, ఆయుధాలతో లొంగిపోయే వారికి కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందని డీజీపీ తెలిపారు. లొంగిపోయిన 41 మంది మావోయిస్టులపై రూ. 1.46 కోట్లు కోట్ల రివార్డు ఉందన్న ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వారికి రావాల్సిన పరిహారాన్ని అందిస్తామన్నారు. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25వేలను అందించినట్లు తెలిపారు. ఏ రాష్ట్రాలకు చెందిన వారిని ఆ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగిస్తామని అన్నారు.

**తెలంగాణ వాళ్లు 54 మంది**

ప్రస్తుతం మావోయిస్టుల్లో మొత్తం 54 మంది మాత్రమే తెలంగాణ వాళ్లు ఉన్నారని, వీరిలో ఆరుగురు మాత్రమే తెలంగాణలో పనిచేస్తున్నారని శివధర్? రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు అప్పగించిన ఆయుధాలు దాదాపు అన్ని పోలీసుల నుంచి కొల్లగొట్టినవేనన్నారు, ఆర్మీ, పోలీసులు వద్ద ఉండే ఆయుధాలే వారి వద్ద ఉన్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులకు ఆయుధాల సీరియల్ నెంబర్లపై సమాచారం ఇస్తామన్నారు. వారికి గతంలో మిస్సైన ఆయుధాలను అప్పగించనున్నట్లు తెలిపారు.

**ఆస్ట్రేలియా ఉగ్రదాడికి హైదరాబాద్కు సంబంధం లేదు**

ఆస్ట్రేలియా బోండీ బీచ్లో కాల్పులపై డీజీపీ శివధర్రెడ్డి స్పందించారు. కాల్పులు జరిపిన సాజిద్ అక్రమ్ హైదరాబాద్కు చెందినవాడేనని తెలిపారు. 1998లో ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్ ఆరుసార్లు భారత్కు వచ్చాడని, అయితే ఈ ఉగ్రదాడికి హైదరాబాద్?కు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. 1998లో సాజిద్ ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లినట్లు తెలిపారు. అక్కడే యురోపియన్ యువతిని పెళ్లి చేసుకున్నాడని, పెళ్లి అనంతరం మొదటి సారి 1998లో భార్యతో పాటు హైదరాబాద్ వచ్చాడని తెలిపారు. 2004లో ఓసారి, 2009 ఫిబ్రవరిలో మరోసారి వచ్చాడన్నారు. 2011 జూన్?లో ఆస్తుల సెటిల్?మెంట్ కోసం మరోసారి వచ్చాడని, 2016 మరో ప్రాపర్టీ సెటిల్?మెంట్ కోసం వచ్చాడని ఆయన చెప్పారు. 2022లో తల్లి, సోదరిని చూడటం కోసం వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించాం

-మొదటిపేజీ తరువాయి

ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజావాణి ఇన్ఛార్జ్లు తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని అన్నారు.




ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లలో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడించారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన బీఆర్ఎస్ ఎన్ని విమర్శలు చేసినా తాము మరింత ముందుకు వెళతామని ఆయన అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణిని విజయవంతం చేసిన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు.

## సంపాదకీయం

# బయో ఫ్యూయెల్‌కు ప్రోత్సాహం నిల్

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహొలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ళీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం: పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారిణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.

# పంచాయతీలకు 'పవర్' పరేషాన్



'భారతదేశ ఆత్మ దాని గ్రామాల్లోనే నివసిస్తుంది' అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. ఏ వ్యవస్థకైనా ఆర్థిక మూలాలు బలంగా ఉంటేనే అది బలంగా ఉంటుంది. క్షీణిస్తే ఆ వ్యవస్థ మనుగడకే ప్రమాదం. రాష్ట్రంలో మూడు దశల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ నెల పదిహేడుతో పూర్తయ్యా యి. ఇక పాలకవర్గాల ప్రమాణస్వీకారం వారంలోపే జరిగే అవకాశముంది. గత సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి నిధుల కోసం అష్టకష్టాలు పడ్డారు. చాలామంది ప్రతిష్ట కోసం, మరికొంత మంది గ్రామస్తుల ఒత్తిడి మేరకు పంచాయతీలో నిధులు లేకున్నా పనులు చేసింది మాత్రం వాస్తవం. దీనికోసం చాలామంది సర్పంచులు అప్పుల పాలవడం, వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఘటనలు బాధాకరం. అప్పులు తీర్చలేక ఇంకొంతమంది హైదరాబాద్‌లాంటి పట్టణాలకు వలసెల్లి వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న పరిస్థితి దాపురించింది. రావాల్సిన బిల్లులు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉన్నాయంటే మాటలు కాదు. అయితే ఇటీవల జరిగిన జీపీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు అరకొర నిధులు, పెండింగ్ బిల్లులు స్వాగతం పలుకుతున్నాయి. గ్రామ పాలనకు ఆధారం స్థానిక సంస్థలు. గ్రామపంచాయతీ వ్యవస్థ భారత దేశ ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు. 1992వ సంవత్సరం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243 వలన గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడింది. గ్రామం ఒక యూనిట్ గా నవ ప్రజాస్వామ్యానికి అడుగులు పడ్డాయి. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన కీలకమైన మౌలిక 23 అంశాలు రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో ఉంచబడ్డాయి. రాష్ట్రంలో 12,760 గ్రామపంచాయతీలు, 567 మండల ప్రజా పరిషత్తులు, 31 జిల్లా ప్రజా పరిషత్తులు ఉన్నాయి. ఈ స్థానిక సంస్థలకు పదిహేనవ ఆర్థిక సంఘం నిధులే కీలకం. అయితే కేంద్రం నుంచి రావాల్సిన రూ.3500 కోట్ల నిధులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీని వలన పంచాయతీలకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే విద్యుత్ నియంత్రణ మండలి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు గ్రామ స్వరాజ్యానికి గొడ్డలి పెట్టులా మారాయి. విద్యుత్ మండలి విధించిన 2025-26 సంవత్సర ధరల ప్రణాళిక ప్రజాస్వామ్యవాదులను, స్థానిక సంస్థలను, రాష్ట్ర ప్రజలను విస్మయించపరిచే విధంగా ఉన్నాయి. స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైట్ (వీధిదీపాల)కు వినియోగించే విద్యుత్ చార్జీలు యూనిట్‌కు ఏడు రూపాయల పది పైసలు, గ్రామీణ తాగునీటి అవసరాల కోసం వినియోగించే పంపుల విద్యుత్‌కి యూనిట్‌కు ఆరు రూపాయలు చొప్పున గ్రామపంచాయతీ నిధుల నుండి వసూలు చేస్తున్నాయి. ఇవి ప్రజల కనీస సౌకర్యాలు. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే విద్యుత్ ధరలను వీటికి విధించడం అన్యాయం. దీనివలన చాలా గ్రామపంచాయతీ వ్యవ స్థలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ప్రతి పంచాయతీ సగటున నెలకి రూ.25వేలు, పెద్ద పంచాయతీలైతే 50 వేలు, అలాగే ప్రతి మున్సిపాలిటీ నెలకు లక్షల్లో విద్యుత్ చెల్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇంత పెద్దమొత్తం విద్యుత్ బిల్లులే కడితే ఇక గ్రామ పరిపాలన ఏ విధంగా సాధ్యం? స్థానిక సంస్థలకు వచ్చే నిధులలో సింహభాగం కేవలం విద్యుత్ కొనుగోలుకే గ్రామ పంచాయతీలు చెల్లిస్తున్నాయి. దీనివలన నిధుల కొరత ఏర్పడి గ్రామపాలన అస్తవ్యస్తంగా మారిపోతుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి, వ్యవసాయ పంపులకు ఉచిత విద్యుత్తు పథకాలను అందిస్తున్నా మని గొప్పలు చెబుతున్నా, మరోవైపు దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీల ప్రజల మౌలిక, అత్యవసర సేవలపై అధిక విద్యుత్ ధరలను విధిస్తూ స్థానిక సంస్థల ఆర్థిక వ్యవస్థను నడ్డివిరచడం బాధాకరం. విద్యుత్ బిల్లులు స్థానిక సంస్థల స్వయం అభివృద్ధికి కనీస అవసరాలకు షరాఘతంలా మారాయి. మరి దీనికి ప్రత్యామ్నాయం లేదా అంటే సర్కార్ ఆ దిశగా ఆలోచించడం లేదు. ప్రతి జీపీ వాటి జనాభా విద్యుత్ వినియోగాల ఆధారంగా యాభై నుండి వంద కిలోవాట్ల సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పరిచితే, రాష్ట్రవ్యాప్తంగా 700 నుండి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర విద్యుత్ భద్రత ఏర్పడటమే కాక స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టి ఏర్పడుతుంది. కేవలం మూడు నుంచి నాలుగు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో భవిష్యత్ తరాలకు వెలుగు నింపే అవకాశముంది. ఈ దిశగా అడుగులు వేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది.

# గెలిచినా.. ఓడినా అప్పులే మిగిలాయి

తెలంగాణ రాష్టంలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. గ్రామాల్లో నినాదాలు ఆగిపోయాయి. విజయసంబరాలు కూడా చేశారు. కానీ ఎన్నికల తర్వాత గ్రామాల్లో నెలకొన్న నిశ్శబ్దం ఆనందాన్ని కాదు, ఆందోళనను ప్రతిబింబిస్తోంది.ఆ నిశ్శబ్దంలో వినిపిస్తున్నది అభివృద్ధి చర్చ కాదు అప్పుల లెక్కల మాట.... ఎవరితో ఎన్ని డబ్బులు తెచ్చినాము, ఎంత బంగారం తాకట్టు పెట్టినాము, అనే ఆలోచన వెంటాడుతు న్నది.. ఈ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచినా ఓడినా అభ్యర్థులం దరూ ఇప్పుడు ఒకే మానసిక వేదన ఎదుర్కొంటున్నారు. గెలిచినా ఓడినా ఎన్నికల్లో పెట్టిన పెట్టుబడి భారమే కళ్లకు కనిపిస్తుంది. గ్రామానికి సేవ చేయాలనే ఆశయం వెనక్కి నెగ్గి, "పెట్టుబడి ఎలా భరించాలి" అనే మానసిక ప్రశ్నే రాజకీయ చర్చల కేంద్రంగా మారింది. గెలిచిన సర్పంచ్‌లకు పదవి లభించినా, ఆ పదవితో పాటు వచ్చినది ఊరట కాదు. ఎన్నికల్లో పెట్టిన ఖర్చును తిరిగి చెల్లించాలనే ఒత్తిడి గ్రామ పాలనపై మొదటి నీడగా పడుతోంది. అభివృద్ధి ప్రణాళికలు ఆలోచించేలోపే, అప్పులు చేసిన లెక్కలే ముందుకు వస్తున్నాయి. ఫలితంగా గ్రామ అవసరాల కంటే ఆర్థిక ఒత్తిడే నిర్ణయాలను ప్రభావితం చేసే పరిస్థితి ఏర్పడుతోంది. ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితి మరింత బాధాకరం. ఎన్నికల్లో పెట్టిన పెట్టుబడి తిరిగి రాకపోవడం, అప్పుల ఒత్తిడి, గ్రామంలో తల ఎత్తుకోలేని పరిస్థితి ఇవన్నీ వారిని లోపల నుంచి నలిపేస్తున్నాయి. పోలింగ్ కంటే ముందు రోజులు, పోలింగ్ జరిగిన తర్వాత కూడా అభ్యర్థుల దగ్గరకి వెళ్లి డబ్బులు అడిగి తీసుకెళ్లిన సంఘటనలు ప్రతి గ్రామంలో ఉన్నాయి. ఇది రాజకీయ ఓటమి కాదుబీ సామాజిక సంక్షోభం. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎన్నికల తర్వాత ఇదే దృశ్యం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికల చర్చలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. వాటి స్థానంలో అప్పుల చర్చలు, ఖర్చుల లెక్కలే వినిపిస్తున్నాయి. ప్రజలు కూడా గెలిచిన నాయకుడి వద్ద అభివృద్ధిని ప్రశ్నిం చడానికి సంకోచిస్తారు. ఈ పరిస్థితి వ్యక్తుల వైఫల్యం కాదు. ఇది పెట్టుబడి రాజకీయాల ప్రత్యక్ష ఫలితంగా భావించాలి. ఎన్నికల్లో పెట్టుబడి పెట్టినప్పుడు, ఆ పెట్టుబడికి లాభం రావాలనే ఆలోచన సహజంగా ప్రతి మనిషికి వస్తుంది. ఆ లాభం అభివృద్ధి ద్వారా కాదు లావాదేవీల ద్వారా వచ్చే ప్రమా దమే ఎక్కువ. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత గెలిచిన వారు, ఓడినవారు ఇద్దరూ బాధితులైతే, ఈ ఎన్నికల్లో నిజంగా ఓడిపోతున్నది గ్రామాభివృద్ధే అనేది నిజం. గ్రామ రాజ్యం అప్పుల భారంతో క్రమంగా క్షీణిస్తోంది. సర్పంచ్ ఎన్నికలు సేవకు వేదికగా తిరిగి మారాలంటే, ఖర్చుల రాజకీయాలకు ముగింపు పలకాల్సిందే. లేకపోతే ప్రతి ఎన్నిక తర్వాత ఇదే దీనగాధ గెలుపు లేని ఓటమి గ్రామాల మీద , ఆ గ్రామాల అభివృద్ధి మీద ఉంటుంది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఒక సర్పంచ్ అభ్యర్థి తన ప్రత్యర్థి విపరీతంగా డబ్బులు పంచుతున్నాడని, తనకు ఓటమి తప్పదని భావించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ప్రజాస్వామ్యంలో ఎన్నికల పరిస్థితిని కళ్లకు కట్టేలా ఉంది. ... ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో నేను ఒక జర్నలిస్టుగా ప్రత్యక్ష్యంగా చూ సాను. కనుక వారి ఆవేదన అర్థం చేసుకున్నా ను. గ్రామ ప్రజాస్వామ్యం నేడు అప్పుల భారంతో కుంగిపో తోంది. సర్పంచ్ ఎన్నికల్లో పెరుగుతున్న పెట్టుబడి రాజకీయా లు అభివృద్ధి ఆలోచనను మూలకు నెట్టేస్తున్నాయి. రాజకీయ నా యకులు, పాలకులు ఈ వాస్తవాన్ని నిర్లక్ష్యం చేస్తే దాని మూ ల్యం గ్రామాలే చెల్లించాలి. ఎన్నికల ఖర్చులపై కఠిన నియం త్రణలు అమలు చేయడం, అక్రమాలకు రాజకీయ రక్షణను పూర్తిగా తొలగించడం, ఖర్చులపై పారదర్శకత తీసుకురా వడం తప్పనిసరి కావాలి. రాబోయే ఎంపీటీసీ, జెడ్ పి టి సి, మునిసిపల్ ఎన్నికలలో మార్పు తెచ్చే దిశగా అధికా రులు, పాలకులు చొరవ తీసుకోవాల్సిన తరుణ ఆసన్నమైంది. ఎన్ని కలు ముగిశాక గెలిచినవారు, ఓడినవారు ఇద్దరూ బాధితు లుగా మారితే, అది ప్రజాస్వామ్యానికి పరాజయం. మార్పు మాటల్లో కాదు నిర్ణయాల్లో కనిపిం చాలి. గ్రామ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే, ఈ హెచ్చ రికను ఇప్పుడే గంభీరంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సాంప్రదాయ నృత్య కళాకారిణి యామిని

యామినీ కృష్ణమూర్తి. నాట్యకళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భారతీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభాశాలి. నాట్య కళారీతులైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదురాలు. దేశవిదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి. వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్దతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం. అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది. ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతిలకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభించింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడ్నుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మధన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహావిష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావతీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది. "నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించబడింది. న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సోసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది.ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఏల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శకత్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ సినిమా తీసింది. క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భామావేణీ" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది. 2017లో విశాఖపట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణకమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరంగానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది.

# బాపు కెసిఆర్ అంటే అమీర్ కి అమితమైన అభిమానం

మంగపేట మండల,
రిపోర్టర్– తులసి(శుభోదయం న్యూస్):

తను ఒక చిన్న పల్లెటూరి చికెన్ సెంటర్ వ్యాపారి, ఈ చిరు వ్యాపారమే తన జీవన వృత్తి, తనకు ఏ రాజకీయ పార్టీతో పరిచయం లేదు, ఏ రాజకీయ పార్టీలో ప్రమేయం లేదు, రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉండే అమీర్ కు స్వరాష్ట్రాన్ని సాధించిన బాపు కె సి ఆర్ అంటే అమితమైన ప్రేమ,బాపు కెసిఆర్ ప్రతి పుట్టినరోజు కు రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకుంటాడు, తన పిల్లలకు బాబు కెసిఆర్ తెలంగాణ కోసం ఎలా పోరాడాడు, ఎంతలా తన జీవితాన్ని పణంగా పెట్టాడో ఓ పాఠం లాగా, చెబుతూ కెసిఆర్ అంటే తెలంగాణ అంటే కెసిఆర్ అనే విధంగా తను భావిస్తాడు.తన జీవితం మొత్తం మీద ఉన్న ఒకే ఒక్క కోరిక బాపు కెసిఆర్ తో ఒక్కసారి ఫోటో దిగాలి అని.అది జీవితాంతం గుర్తుండిపోయేలా తన ఇంట్లో పెట్టుకోవాలి అనేది తన కల, ఎందుకు కేసీఆర్ అంటే మీకు అంత ఇష్టం అని పలువురు అడగ్గా, ఆనాటి తెలంగాణలో రైతుల కష్టాలు వర్ణాతితంగా ఉండేది చీకటి పడితే గ్రామాలు చీకటిమయమయ్యేటివి కరెంటు లేక ,నీటి సౌకర్యం లేక వందలాది గ్రామాల ప్రజలు కిలోమీటర్ల దూరం వెళ్లి నీరు మోసుకొచ్చుకునే పరిస్థితి, ప్రతి ఇంట ఏదో ఒక కరువుతో తెలంగాణ మొత్తం బాధల భయంగా ఉండేది. అలాంటి తెలంగాణను తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించి ఈనాడు 24 గంటల కరెంటు వెలుగులతో నింపిన ఘనత బాబు కేసీఆర్ ది, ప్రాజెక్టు కట్టించి, మోటర్లు ఆడడానికి కరెంటును 24 గంటలు అందించి. వ్యవసాయాన్ని వృద్ధి చేసి రైతును రాజును చేసిన ఘనత బాపు కేసీఆర్ ది, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి తండా ప్రజలలో రాజకీయ చైతన్యానికి సమాజంలో పాలకులు కావడానికి నాంది పలికిన ఘనత బాపు కేసీఆర్ ది, పేదింటి కుటుంబంలో ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎన్నో కష్టాలు పడాల్సిన పరిస్థితి ఆనాటి తెలంగాణలో ఉండేటివి కానీ కళ్యాణ లక్ష్మి పేరుతో ప్రతి ఇంటికి తానే పెద్ద కొడుకే బహుమతిగా లక్ష రూపాయలు అందించి, పేదింటి తల్లిదండ్రులు అప్పు కాకుండా ఆనందంగా ఉండేలా చేసిన గొప్పతనం బాపు కేసీఆర్ ది.. ఇలా ఎన్నో ఎన్నెన్నో బాధలను తెలంగాణలో నుంచి దూరం చేసి సుపరిపాలన అందించిన ఘనత బాపు కేసీఆర్ ది అని అమీర్ తన అభిమానాన్ని చాటుతున్నాడు. బాపు కేసీఆర్ పుట్టినరోజు అంటే తనకు ఓ పెద్ద పండుగ ఆరోజు ఏ పని పెట్టుకోడు పరులకు ఏదైనా ఒక విధంగా కేసీఆర్ పుట్టినరోజు సాయం చేయాలని ఆలోచనలోనే ఉంటాడు,




ఇలాంటి అభిమానం చాలా అరుదుగా ఉంటుంది. అని తమ చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఆయన గురించి చెప్తారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ

తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు(శుభోదయం న్యూస్):

భారతీయ జనతా పార్టీ కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత ఆధ్వర్యములో కాశిబుగ్గ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ జరిగి సంవత్సరం కూడా కాకముందే కాంగ్రెస్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ ఆపరేషన్ సింధూర్ తొలి రోజే మనం ఓడిపోయాం అని ప్రకటించడం సిగ్గు మాలిన వ్యాఖ్యలు ఈ కాంగ్రెస్ మేధావి ప్రకటన యావత్ భారత ప్రజలను మరియు సైనిక చర్యల పట్ల చులకన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీనే చెపించడం జరిగింది బంగ్లాదేశ్ చొరబాటు దారుల పట్ల ఉదాసీనత, కాశ్మీర్ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల పట్ల ఉదార స్వభావంతో ఎలక్షన్ కమిషన్ దొంగ ఓట్ల ఏరివేత పట్ల వ్యతిరేకత లాంటి నినాదాలు ఎత్తుకున్న కాంగ్రెస్ ను భారతదేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని మూడు రాష్ట్రాలకే పరిమితం చేసిన మాట వాస్తవం ఇలాంటి దగకోరు వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ ను యావత్ భారత జాతికి మరియు సైన్యానికి వెంటనే క్షమాపణలు చెప్పాలి లేని పక్షంలో ఇలాంటి కాంగ్రెస్ దేశ ద్రోహులను దేశ బహిష్కరణ చేయాలని తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో రత్నం సతీష్ షా, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, ఉపాధ్యక్షులు రఘునారెడ్డి జిల్లా కోశాధికారి కుచన క్రాంతి, జిల్లా కోపరేటివ్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ, జిల్లా నాయకులు సిద్దోజు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్, చొల్లేటి రాఘవాచారి,మండల నాయకులు మడిపెల్లి నాగరాజు, అల్లి అజయ్, ప్రభాకర్ ముచ్చుర్, రవిరాం, తదితరులు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈధర్నాలో పాల్గొన్నారు.




## రైతులకు నూతనంగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయపేట మండల కేంద్రంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ఆవరణలో శుక్రవారం రైతులకు ఈ యాప్ డౌన్లోడ్ చేయడం,యాప్ ఉపయోగించే విధానం వంటి అంశాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ గత సీజన్లో రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాల వద్ద క్యూలైన్ కట్టి ఇబ్బందులు ఎదుర్కొన్న దృష్ట్యా ఈ యాప్ మాధ్యమంగా రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందే విధంగా వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఈ వ్యవస్థను రూపొందించిందని తెలిపారు.ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని తమ మొబైల్ నంబర్ ఆధారంగా ఓటీపీ ద్వారా రిజిస్టర్ కావచ్చుని పేర్కొన్నారు.అనంతరం పట్టాదారు పాస్‌బుక్ వివరాలు,పంట వివరాలు యాప్‌లో నమోదు చేసిన రైతులు తమ విస్తీర్ణం మేరకు యూరియా దరఖాస్తు చేసుకొని సమీపంలోని డీలర్ దుకాణంలో సులభంగా యూరియాను పొందవచ్చని తెలిపారు. అలాగే ఎరువుల డీలర్లు కూడా యూరియా అమ్మకాలు కేవలం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ మరియు ఈ–పాస్ మెషిన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ, నార్సింగి మండల వ్యవసాయ అధికారి భరత్,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామికి యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానం

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో యూత్ కాంగ్రెస్ యువ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు చింతల స్వామిని మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా తన సేవలు ఎల్లప్పుడూ కొనసాగించాలని తాము ఆశిస్తున్నామని అయనను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు రెడ్డమైన నరేష్,పోచమ్మల భాను,చిలుక విరాట్,అక్కల నరేందర్, చిలుక సాయి కృష్ణ,చింతల నవీన్,చిలుక సురేష్, సంతోష్,రవితేజ చింటూ దేవుని నరేష్ మరియు చింతల నరేష్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి ధర్మారం గ్రామ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముస్కుల సిద్ధిరాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు స్వగృహంలో అయన సమక్షంలో భారీగా కార్యకర్తలు దాదాపు 64 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా సిద్ధిరాంరెడ్డి మాట్లాడుతూ ధర్మారం గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు చేరడం జరిగిందన్నారు.తాను గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని నా సేవలు ఎల్లప్పుడు గ్రామ ప్రజలకు ఉంటాయన్నారు.నా ఆశయం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు కట్టుబడి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మహిళలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,
రిపోర్టర్ కొమ్ము శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్)




ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసి చేతులు మిన్న అంటారు పెద్దలు.. ఇతరులకు సహాయం చేసే ఆలోచన ఉండాలి కానీ అది ఈ కోణం నుంచి అయినా ముందుకు రావచ్చు అని నిరూపించుకున్నారు భద్రాచలం మహిళలు. పదిమంది మహిళలు కూడి ఓ మంచి పనికి శ్రీకారం చుట్టిన సంఘటన ఈరోజు భద్రాచలం పట్టణములలో ఈరోజు జరిగింది. కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళలు ప్రతి సంవత్సరం నిర్వహించి కిట్టి పార్టీ ద్వారా సేకరించిన సుమారు 15 వేల రూపాయల నగదుతో. కొనుగోలు చేసిన 140 రగ్గులను ఈరోజు సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయం విద్యార్థులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో కూడా కెమిస్ట్ మహిళలు ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్. హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. పట్టణ ప్రముఖ సేవా బావ వాది. పలు ప్రజా సేవ సంక్షేమ కార్యక్రమంలో ముందుండి సహాయ పడే వ్యక్తి. పాకాల దుర్గాప్రసాద్. అధ్యాపకులు. గీత మేడం. కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు. సోమశేఖర్. పలువురు అధ్యాపక సిబ్బంది. కెమిస్ట్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి ఎస్సై బాలరాజ్

రామాయంపేట(శుభోదయం న్యూస్):




మెదక్ జిల్లా కేంద్రంలో ఈనెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం రామాయంపేట ఎస్సై బాలరాజ్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన,ఇరుపక్షాల సమ్మతితో సులభంగా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందన్నారు.దీర్ఘకాలంగా ఉన్నటువంటి కేసులు రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల తగాదాలు,భూ వివాదాలు,కుటుంబ సమస్యలు సంబంధించిన తదితర కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు.రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం చేయడం జరుగుతుందన్నారు.అనవసరమైన కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు.ఈ అవకాశాన్ని మండల కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీరమల్లు అనీల్ ఘన సన్మానించిన ఉస్మానియా స్టూడెంట్స్!!

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్):



తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వీరమల్లు అనీల్ ని ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్స్ మరియు హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరమల్లు అనీల్ గారు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు శ్రీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యువత మరియు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యాలను యువతలోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు మాట్లాడుతూ..: విద్యార్థులే రేపటి సమాజానికి నాయకులని, అందరూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. మరి ముఖ్యంగా యువతను రాజకీయ నాయకులుగా తయారు చేయడానికి టి ఆర్ పి పార్టీ పుట్టుకొచ్చిందన్నారు,ముఖ్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమల్లు అనీల్ అన్న గారి నాయకత్వంలో ఐక్యంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు రాజకీయ అవగాహనతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీతో పాటు హైదరాబాద్ వివిధ కళాశాలల విద్యార్థులు, యువజన సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిసెంబర్ 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**జగిత్యాల :** ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్. రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని విధాల సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్నివేళలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని తెలిపారు. గత వర్షాకాలం జిల్లాలో కురిసిన వర్షాలకు సంభవించిన వరదలు వల్ల తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. అప్రమత్తత, ముందస్తు ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కోవాలని వివరించారు. మునుముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత,జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటిలో సెప్టిక్ ట్యాంక్ డంప్



**హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీ మొత్తానికి తాగునీరు అందించే జంట జలశాయాల్లో ఒకటైన ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్?లో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలని డంపింగ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ సమీపంలో ఎఫ్టీఎల్ పాయింట్ నంబర్ 428 వద్ద ఓ సెప్టిక్ ట్యాంకర్ వ్యర్థాలను చెరువులో డంప్ చేస్తుండగా.. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆ ట్యాంకర్‌ను అడ్డగించి డ్రైవర్‌ను నిలదీశారు. మొత్తం ఘటనను వీడియో తీయడమే కాకుండా అధికారాలకు కూడా సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే పెట్రోలింగ్ సిబ్బంది అక్కడికి చేరుకొని సెప్టిక్ ట్యాంక్ డంప్ చేస్తున్న డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ట్యాంకర్‌ను సీజ్ చేశారు.అధికారుల విచారణలో డ్రైవర్‌ను సైదాబాద్ ఏరియాలోని సింగరేణి కాలనీకి చెందిన రామావత్ శివ నాయక్‌గా గుర్తించారు. అనంతరం వాటర్ బోర్డు ఎస్బీ ఉస్మాన్ నగర్ సెక్షన్ డీజీఎంఈ నరహరి ఈ ఘటనపై కంప్లైంట్ ఇవ్వడంతో.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. వారిద్దరిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. గండిపేట్ ఉస్మాన్ సాగర్ జలాశయాల్లోకి వ్యర్థాలను వదిలిన డ్రైవర్ శివ, ఓనర్ రాములపైన కేసు రిజిస్టర్ చేశారు. ప్రజా నీటి వనరులని కలుషితంచేసినందుకుగాను కేసు నమోదు చేశారు. ః నిబ 279 సెక్షన్ వాటర్ క్రిమేషన్ ఆఫ్ పొల్యూషన్ కంట్రోల్ యాక్ట్ కింద కేసులు పెట్టారు. సెప్టిక్ ట్యాంకర్‌పైన అనుమతి లేకుండా జిహెచ్ఎంసి, జలమండలి, లోగోను ఏర్పాటు చేసినట్టు తేల్చారు. ఈ ఘటనపై మండిపడ్డ స్థానికులు.. ప్రజలు తాగే నీటిలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు కలుపుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దుండిగల్ సర్కిల్ పరిధి బౌరం పేట్ ఔటర్ రింగ్ ప్రాంతంలో ఇలాంటి పరిస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ కూడా కెమికల్ మాఫియా బుసలు కొడుతుందని అంటున్నారు. జీడిమెట్ల పారిశ్రామిక, కాజిపల్లి , గడ్డపోతారం ప్రాంతాలలో కెమికల్ కంపెనీలు విపరీతంగా ఉండడంతో అక్కడి కంపెనీలు జి టి ఎల్‌కు కెమికల్ పంపిస్తే లక్షల కొద్ది డబ్బులు కట్టాల్సి వస్తుందని ఉద్దేశంతో కెమికల్ మాఫియాకు డబ్బు ఆశ చూపి కెమికల్ పారబోయిస్తున్నారు. వీళ్ల నిర్మానుష్య ఖాళీ ప్రదేశంలో డ్రమ్ములలో తీసుకువచ్చి పడేస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో బోర్ వేస్తే చాలు కెమికల్ నీరు దర్శనమిస్తుంటాయి. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఎటు చూసినా భూగర్భ జలం పూర్తిగా కలుషితమై పోతున్నాయి. ఇక్కడి నుంచి కొన్ని పరిశ్రమలను తరలించినప్పటికీ ఆ పరిశ్రమ గతంలో కెమికల్ పారాబోయడంతో ప్రస్తుతం ఆ కెమికల్ ఇప్పటికి కూడా కనిపిస్తూనే ఉంది. కొన్ని రోజులుగా రాత్రి సమయాల్లో వివిధ ప్రాంతాల నుంచి కెమికల్ తీసుకువచ్చి బౌరంపేట్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా వ్యర్థాలను తీసుకువచ్చి పారబోస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. బౌరంపేట పరిసర ప్రాంతాల్లో ఇది ఒక చర్చనీయాంశంగా మారింది. బౌరంపేట పరిసర ప్రాంతాల్లో అనేక ఇంటర్నేషనల్ స్కూల్స్, నివాస గృహాలు ఉండడంతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. పి సి బి అధికారులు, పోలీసు అధికారులు స్పందించి వెంటనే ఈ కెమికల్ మాఫియా ముఠాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ట్రీట్మెంట్ ఖర్చు ఎక్కువ కావడం వల్లే ఫార్మా కంపెనీలు వ్యర్థాలను బయట పారబోస్తున్నారనేదే కేవలం ఒక సాకు మాత్రమే, చాలా కంపెనీలు అనుమతి పొందిన ప్రోడక్ట్ కాకుండా ఇతర ప్రోడక్ట్ ను కూడా తయారు చేస్తున్నారు అనేది బహిరంగ రహస్య మంటున్నారు స్థానికులు. వాటిని ట్రీట్‌మెంట్‌కి పంపిస్తే చేసిన ప్రోడక్ట్ గుట్టురట్టు అవుతుందని కెమికల్ మాఫియాతో ఒప్పందాల కుదుర్చుకొని ఇలాంటి ఆగడాలను కెమికల్ కంపెనీ వారు చేస్తున్నారని విస్తుపోతున్నారు. సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..... జీడిమెట్లలోని సుభాష్ నగర్ గంపల బస్తి గడ్డపోతారం కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతాల నుండి విష రసాయనాలను తీసుకువచ్చి నిర్మానుష ప్రాంతాలలో అర్ధరాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా కెమికల్ వ్యర్థాలను వదిలేసి వెళ్లిపోవడం సర్వసాధనమైపోయింది. అటు పీసీపీ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది కెమికల్ మాఫియా పై నిఘా పెట్టి వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి అని వారు తెలిపారు.

# ఉదారత చాటుకొన్న హరీష్ రావు

**మెదక్ :** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఉదారతను చాటుకున్న తీరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనూ, సామాన్య ప్రజల్లోనూ పెద్ద ఎత్తున చర్చనీయాంశమవుతోంది. పేద విద్యార్థుల చదువు కోసం రాజకీయ నాయకులు సాయం చేయడం చూస్తుంటాం, కానీ ఒక విద్యార్థిని భవిష్యత్తు కోసం తన సొంత ఇంటినే బ్యాంకులో తాకట్టు పెట్టారు హరీష్ రావు. రాజకీయాల్లోనే కాదు, మానవత్వంలోనూ తనకు సాటి లేరని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్నామంటూ తన గడప తట్టిన ఒక సామాన్య టైలర్ కుటుంబానికి ఆయన కొండంత అండగా నిలిచారు. పీజీ వైద్య విద్య చదవాలని కలలు కంటున్న ఆ యువతికి ఆర్థిక కష్టాలు అడ్డురాగా, ఆమె కల నెరవేర్చడానికి హరీశ్ రావు ఏకంగా తన సొంత ఇంటినే బ్యాంకులో హామీగా పెట్టి విద్యా రుణం ఇప్పించారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన ఓ టైలర్ కుమార్తె కష్టపడి చదివి మెడిసిన్ పూర్తి చేసింది. ఉన్నత



చదువుల కోసం పీజీలో సీటు సంపాదించినప్పటికీ, భారీ ఫీజులు చెల్లించడం ఆ కుటుంబానికి భారంగా మారింది. చేతిలో చిల్లిగవ్వ లేక, బ్యాంకుల్లో లోన్ పుట్టక ఆ విద్యార్థిని చదువు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆ కుటుంబం తమ ఎమ్మెల్యే హరీశ్ రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకుంది.సాధారణంగా ఇలాంటి సమయాల్లో ఎవరైనా సిఫార్సు లేఖలు ఇస్తారు, కానీ హరీశ్ రావు ఆ యువతి ప్రతిభను గుర్తించి, ఎలాగైనా ఆమెను ఉన్నత విద్యావంతురాలిని చేయాలని నిర్ణయించుకున్నారు. విద్యా రుణం రావడానికి సెక్యూరిటీ సమస్యగా మారడంతో, ఏమాత్రం సంకోచించకుండా తన సొంత ఇంటి డాక్యుమెంట్లను బ్యాంకులో హామీగా పెట్టారు.×× తద్వారా సుమారు రూ. 20 లక్షల రుణం ఆ విద్యార్థినికి అందేలా చేశారు.కేవలం లోన్ ఇప్పించడమే కాకుండా, తక్షణ అవసరాల కోసం తన వ్యక్తిగత ఖాతా నుంచి రూ. 1 లక్ష నగదును కూడా ఆ కుటుంబానికి అందజేశారు. బాగా చదువుకుని సమాజానికి సేవ చేయాలాని ఆ విద్యార్థినికి భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధి అంటే కేవలం ఓట్లు వేయించుకోవడం మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో భాగస్వామి కావాలని ఆయన నిరూపించారు. తన నియోజకవర్గ ప్రజలను సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నారు హరీష్ రావు. ఒక సామాన్య టైలర్ బిడ్డ డాక్టర్ కావాలనే ఆశయానికి తన ఇంటినే తాకట్టు పెట్టిన హరీశ్ రావు నియోజకవర్గ ప్రజల దృష్టిలో మరింతగా ఇమేజ్ పెంచుకున్నారు.

## టెట్ పరీక్షను వాయిదా వేయాలి స్వేరో జిల్లా అధ్యక్షులు బండారి సునంద్

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల్: జనవరి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ను వాయిదా వేయాలని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరో జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణలో చాలామంది పాల్గొన్నారని తెలిపారు. ఎన్నికలు అయిపోగానే వారికి టెట్ పరీక్షకు సిద్ధం కావడానికి తగిన సమయం లభించలేదన్నారు. అందువలన పరీక్షకు సిద్ధం అవ్వడానికి వారికి తగిన సమయం ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు.టెట్ ఎగ్జామ్ షెడ్యూల్ మార్చవలసిందేనని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరో అధ్యక్షులు బండారు సునంద గారి డిమాండ్ చేశారు

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్

**జగిత్యాల :** క్షయ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టిబి ఛాంపియన్ల కోసం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వం చేపడుతున్న టిబి నిర్మూలన చర్యలు, ప్రతి ఏఏఎం సెంటర్ మరియు సబ్-సెంటర్ స్థాయిలో టిబి లక్షణాలపై అవగాహన కార్యక్రమాల ఆవశ్యకత గురించి టిబి ఛాంపియన్లకు వివరించారు.అలాగే, క్షయ వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ్ యోజన పథకం క్రింద ప్రభుత్వం అందిస్తున్న నెలకు 500 రూపాయల ను పోషకాహారం నిమిత్తం నేరుగా పేషెంట్ల యొక్క ఖాతాలోకి మార్చడం వంటి ప్రయో జనాల గురించి వివరించారు. కొత్త క్షయ కేసులను తొలివిడతలోనే గుర్తించి వెంటనే చికిత్సలో చేరుస్తున్న ప్రయత్నాలు గురించి ఛాంపియన్లకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్, జిల్లా లీడ్ రవి, రిసోర్స్ పర్సన్ దత్తురామ్, ప్రతి సెంటర్ నుండి వైద్య ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్

**జగిత్యాల :** ఇటీవల నూతన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శుక్రవారం రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోపాటు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జామే మస్జీద్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**కోరుట్ల :** పట్టణంలోని జామే మస్జీద్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జామే మస్జీద్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మసిఉద్దీన్, కోశాధికారిగా ఎన్నికైన అక్రమ్ ఉల్ల ఖాన్, బషీరుద్దీన్ లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆనంతరం మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి మాట్లాడుతూ, జామే మస్జీద్ నూతన కార్యవర్గం పట్టణంలోని ముస్లిం సమాజ ఐక్యత, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మస్జీద్ పాలకవర్గంలో పరదర్శకతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మసిఉద్దీన్ మాట్లాడుతూ, తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జామే మస్జీద్ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు సమాజ హితానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ ముబీన్, మహమ్మద్ సాజీద్ అలీ,,ముక్రం బైగ్,సలావుద్దీన్, సుజాయిత్ అలీ, జమిల్,వాజిద్,అద్నాన్, నజీబ్,ముజాహిద్,వాసిక్ ఉర్ రహమాన్, సులేమన్, న్యాయవాది ఫసివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం

**మెజారిటీ స్థాయిలో విజయం సాధించి తమ ప్రభుత్వ పనితీరుకు ప్రజలు అద్ధం పెట్టారు.**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తున్న తీరుకు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయంపై, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలిసి చర్చించారు..జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థాయిలో విజయం సాధించి తమ ప్రభుత్వ పనితీరుకు అద్ధం పట్టారని అన్నారు.

# బిజినెస్

## భారతీ ఎయిర్‌టెల్ ఎండీ, సీఈఓగా శాశ్వత్ శర్మ



టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టరు (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా శాశ్వత్ శర్మ 2026 జనవరి 1న బాధ్యతలు చేపట్టనున్నారు. అయిదేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారు. 'ప్రస్తుతం శాశ్వత్ శర్మ ఎయిర్‌టెల్ వినియోగదారు వ్యాపార విభాగానికి నేతృత్వం వహిస్తున్నారు. మిగతా అన్ని వ్యాపార విభాగాలు, కార్యకలాపాలను లోతుగా అర్థం చేసుకునేందుకు, ప్రస్తుత సీఈఓ గోపాల్ విత్తల్‌తో కలిసి పనిచేస్తారు. ఇంతకుముందు ఎయిర్‌టెల్ ముఖ్య కార్య నిర్వాహక అధికారిగానూ శర్మ బాధ్యతలు నిర్వహించార'ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు భారతీ ఎయిర్‌టెల్ తెలిపింది. ప్రస్తుతం సీఈఓ హోదాలో ఉన్న గోపాల్ విత్తల్ 2026 జనవరి 1 నుంచి భారతీ ఎయిర్‌టెల్‌కు ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కంపెనీ, దాని అనుబంధ సంస్థలను పర్యవేక్షిస్తారు. ఈయన కూడా కొత్త హోదాలో అయిదేళ్లుంటారు. 'కంపెనీ వృద్ధి జోరును గోపాల్, శాశ్వత్ ఇద్దరూ కలిసి ముందుకు తీసుకెళ్తారనడంలో సందేహం లేద'ని భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ భారతీ మిత్తల్ తెలిపారు. భారతీ ఎయిర్‌టెల్ గ్రూపునకు ముఖ్య ఆర్థిక అధికారిగా (సీఎఫ్ఓ) సౌమెన్ రాయ్ నియమితులయ్యారు. ఈయన నాలుగేళ్లుగా భారతీ ఎయిర్‌టెల్ భారత కార్యకలాపాల విభాగానికి సీఎఫ్ఓగా ఉన్నారు. భారతీ ఎయిర్‌టెల్ ఇండియాకు సీఎఫ్ఓగా అఖిల్ గార్గ్ నియామకానికీ బోర్డు ఆమోదం తెలిపింది. గార్గ్, సౌమెన్ తమ కొత్త బాధ్యతలను 2026 జనవరి 1న చేపడతారు. భారతీ ఎయిర్‌టెల్‌కు కంపెనీ సెక్రటరీ, కాంప్లియెన్స్ అధికారిగా రోహిత్ పురిని నియమించనున్నారు.

## వడ్డీ రేట్లు తక్కువగానే ఉండొచ్చు!



రాబోయే కాలంలో వడ్డీ రేట్లు తక్కువ స్థాయిలోనే కొనసాగొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయ పడ్డారు. ఈ అంచనాలో అమెరికాతో పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందాలు, యూరోపియన్ యూనియన్‌తో దాదాపు పూర్తయిన ఒప్పందాల ప్రభావాలను ఇంకా పరిగణనలోకి తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో జరిగే వాణిజ్య ఒప్పందం వల్ల ఆర్థిక వ్యవస్థపై సుమారు అర శాతం మేర సానుకూల ప్రభావం ఉండవచ్చని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ త్రైమాసికంలో భారత జీడీపీ అనుహ్యంగా 8.2 శాతం వృద్ధిని సాధించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్బీఐ గతంలో 7 శాతం వృద్ధిని అంచనా వేయగా, కేంద్ర గణాంకాలు అంతకంటే ఎక్కువగా రావడం గమనార్హం. డేటా రివిజన్ (సవరణలు) జరిగే క్రమంలో స్వల్ప తప్పిదాలు ఉండటం సహజమేనని, అయితే మొత్తం మీద గణాంకాలు పటిష్టంగానే ఉన్నాయని తెలిపారు.

# భారీ ఒడిదుడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ట్రేడింగ్‌ను ఫ్లాట్‌గా ముగించాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనైన సూచీలు, చివరికి స్వల్ప నష్టాలతో సరిపెట్టుకున్నాయి. ఐటీ షేర్లలో బలమైన కొనుగోళ్లు కనిపించినప్పటికీ ఆటో, మెటల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను కిందకు లాగింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 78 పాయింట్లు నష్టపోయి 84,482 వద్ద స్థిరపడింది. దీంతో సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజు కూడా నష్టాల్లో ముగిసినట్లయింది. ఈ నాలుగు రోజుల్లో సూచీ సుమారు 785 పాయింట్లు కోల్పోయింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ కేవలం 3 పాయింట్ల స్వల్ప నష్టంతో 24,815.55 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 542 పాయింట్ల పరిధిలో కదలాడింది. ఒక దశలో 84,238 కనిష్ఠ స్థాయికి పడిపోయి, ఆ తర్వాత 84,780 గరిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ షేర్లలో టీసీఎస్ దాదాపు 2 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ కూడా లాభాల్లో ముగిశాయి. మరోవైపు, సన్ ఫార్మా షేరు 2.7 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. కంపెనీకి చెందిన బస్కా ప్లాంట్‌పై యూఎస్ డ్రగ్ రెగ్యులేటర్ ప్రతికూల నివేదిక ఇవ్వడం ఇందుకు కారణమైంది. టాటా స్టీల్, పవర్ గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, ఎల్‌టీ, ఎన్టీపీసీ షేర్లు కూడా నష్టపోయాయి.




రంగాల వారీగా చూస్తే ఐటీ ఇండెక్స్ 1 శాతానికి పైగా లాభపడగా, పవర్ సెక్టార్ 1 శాతం, ఆటో రంగం 0.5 శాతం నష్టపోయాయి. ఇక అమెరికా ద్రవ్యోల్బణం, నిరుద్యోగ గణాంకాలు, ఇతర అంతర్జాతీయ కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాల కోసం మదుపరులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీకి 25,700 వద్ద మద్దతు, 25,900 వద్ద నిరోధం ఉందని అంచనా వేస్తున్నారు.

# దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల మిశ్రమ స్పందన

దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మిశ్రమంగా కదలాడాయి. స్పాట్ మార్కెట్‌లో బంగారం ధర స్వల్పంగా పెరిగితే, వెండి మాత్రం రికార్డు స్థాయిలో దూసుకెళ్లింది.ఏకంగా కిలో వెండి ధర రూ.2 లక్షల కీలక మైలురాయిని దాటింది. అయితే, ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్లలో మాత్రం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.157 పెరిగి రూ.1,32,474 వద్ద స్థిరపడింది. అదేవిధంగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,21,346కి చేరింది. మరోవైపు వెండి ధర మాత్రం కిలోపై రూ.1,479 పెరిగి రూ.2,01,120 పలికింది. దీంతో దేశీయ మార్కెట్‌లో వెండి సరికొత్త రికార్డును నమోదు చేసింది.దీనికి విరుద్ధంగా, మల్టీ-కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ధరలు తగ్గాయి. ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ 0.50 శాతం క్షీణించి రూ.1,34,218కి చేరగా, మార్చి సిల్వర్ కాంట్రాక్ట్ 1.19 శాతం తగ్గి రూ.2,04,961 వద్ద ట్రేడ్ అయింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 0.34 శాతం తగ్గి 4,357 డాలర్ల వద్ద, వెండి ధర ఒక శాతం తగ్గి 66.24 డాలర్ల వద్ద కదలాడింది.ఇటీవలి భారీ ర్యాలీ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు తగ్గాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం పసిడి, వెండి ధరలు స్థిరీకరణ దశలో ఉన్నాయని, రాబోయే ప్రపంచ ఆర్థిక డేటా ఆధారంగా తదుపరి మార్పులు



ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్, న్యూజిలాండ్‌తో సిరీస్‌కు.. ఈ తేదీనే జట్లను ప్రకటించనున్న బీసీసీఐ!

కొత్త ఏడాదిలో భారత్-శ్రీలంక సంయుక్తంగా ఐసీసీ టీ20 ప్రపంచ కప్ జరుగనున్నది. అదే సమయంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లో భారత జట్టు తలపడనున్నది. ప్రపంచకప్, న్యూజిలాండ్‌తో సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం సమావేశం కాబోతుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రాబోయే బిజీ షెడ్యూల్ నేపథ్యంలో భారత జట్టును ఎంపిక చేసేందుకు ముంబయిలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో సమావేశం జరుగనున్నట్లు తెలిపింది. ఈ సమావేశంలో టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యులతో జట్టును.. అంతకంటే ముందు న్యూజిలాండ్‌తో జరిగే ఐదు మ్యాచుల టీ20 సిరీస్ కోసం జట్టును ఎంపిక చేయడంపై సెలక్షన్ కమిటీ దృష్టి సారించనున్నది. సెలక్షన్ కమిటీ ప్రస్తుతం ఉన్న జట్టును కొనసాగించేందుకే మొగ్గు చూపుతుంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపిక చేసిన టీ20 జట్టునే ప్రపంచకప్‌లో ఆడించే అవకాశం ఉంది. జట్టులో పెద్దగా ఊహించని మార్పులు ఏవీ ఉండవని భావిస్తున్నారు. 15 మంది సభ్యుల జట్టును ఐసీసీకి ముందుగానే సమర్పించాల్సి ఉన్నప్పటికీ.. టోర్నీ మొదలయ్యే సమయానికి ఆటగాళ్లను మార్చుకునే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఎవరైనా ఆటగాళ్లు గాయాల బారినపడినా.. ఫామ్‌లో గణనీయమైన మార్పులు ఎదురైనా ఎదుర్కొనేందుకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొంత వెసులుబాటును కల్పిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్ న్యూజిలాండ్‌తో వన్డే




సిరీస్‌కు సైతం ఆతిథ్యం ఇస్తుంది. ఇరు జట్లు జనవరి 11 నుంచి 31 వరకు మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడుతాయి. టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరిలో మొదలవుతుంది. టీమిండియా తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్‌ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఆ తర్వాత గ్రూప్ దశలో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది. అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది. ఇప్పటికే ఐసీసీ షెడ్యూల్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ప్రపంచకప్‌కు ముందు టీమిండియా కెప్టెన్‌తో పాటు పలువురు ఆటగాళ్ల ఫామ్‌పై ఆందోళన కొనసాగుతున్నది. టీ20 సారథి సూర్య కుమార్ యాదవ్ ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. నిలకడగా పరుగులు లేయలేకపోవడంతో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. బ్యాట్‌తో పరుగులు చేయలేకపోయినా కెప్టెన్‌గా రికార్డు బాగుంది. ఈ క్రమంలో ప్రపంచకప్‌లో జట్టును నడిపించేందుకు బీసీసీఐ, సెలక్షన్ కమిటీ సూర్యపైనే నమ్మకం ఉంచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఇక వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్థానం ప్రశ్నార్థకంగా ఉంది. ప్రపంచకప్ జట్టులో చోటుపై అనిశ్చితి కొనసాగుతున్నది. గిల్ టెస్టులు, వన్డే ఫార్మాట్‌లో సారథిగా కొనసాగుతున్నప్పటికీ.. టీ20లో మాత్రం పెద్ద స్కోర్ లేయలేక ఇబ్బందిపడుతున్నాడు. దాంతో జట్టులో స్థానం ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం, సంజు శాంసన్‌తో పాటు పలువురు యువ ఆటగాళ్ల గిల్ పోటీని ఎదుర్కొంటున్నాడు. గిల్ ఫామ్ మెరుగుపడకపోతే 2024 ప్రపంచకప్ గెలిచిన జట్టులో అత్యద్భుతంగా రాణించిన యశ్వసీ జైస్వాల్ అతని స్థానంలోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రజత్ పాటిదార్ అవుట్.. కెప్టెన్‌గా వెంకటేశ్ అయ్యర్.. ప్రకటన విడుదల



వెంకటేశ్ అయ్యర్‌కు కెప్టెన్‌గా ప్రమోషన్ వచ్చింది. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ-2025 సీజన్‌లో అతడు మధ్యప్రదేశ్ జట్టుకు సారథిగా వ్యవహరించనున్నాడు. కాగా 2015లో మధ్యప్రదేశ్ తరఫున దేశీ క్రికెట్లో అడుగుపెట్టిన వెంకీ.. ఇప్పటికి ఫస్‌క్లాస్ క్రికెట్‌లో 20, లిస్ట్-ఎ క్రికెట్‌లో 48, టీ20లలో యాభైకి పైగా మ్యాచ్‌లు ఆడాడు. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా సత్తా చాటుతూ పరుగులు రాబట్టడంతో పాటు ఆయా ఫార్మాట్లలో వికెట్లు కూల్చాడు. ఈ క్రమంలో ఐపీఎల్‌లోనూ అడుగుపెట్టిన వెంకటేశ్ అయ్యర్ (ఎవఅన్ఖ్‌వంష్త్ర ×ఎవతీ).. ఇప్పటి దాకా కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)తో కొనసాగాడు. 2024లో ట్రోఫీ గెలిచిన జట్టులోనూ అతడు సభ్యుడు. ఈ నేపథ్యంలో ఈ ఆల్‌రౌండర్‌ను 2025 వేలానికి ముందు రిలీజ్ చేసిన కేకేఆర్.. ఏకంగా రూ. 23.75 కోట్ల భారీ ధరకు తిరిగి కొనుగోలు చేసింది. అయితే, తాజా ఎడిషన్‌లో వెంకటేశ్ బ్యాట్, బంతితో పూర్తిగా తేలిపోయాడు. చెత్త ప్రదర్శనతో విమర్శలు మూటగట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో 2026 మినీ వేలానికి ముందు అతడిని విడిచిపెట్టగా.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (=జదీ) రూ. 7 కోట్లకు సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. దేశీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లోనూ వెంకటేశ్ అయ్యర్ స్థాయికి తగ్గట్లు రాణించలేదు. అయినప్పటికీ ఆర్సీబీ ఈ మేర భారీ మొత్తమే చెల్లించగా.. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సైతం మరోసారి నమ్మకం ఉంచి ఏకంగా కెప్టెన్‌గా నియమించింది. అయితే, ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్ అందించిన సారథి, మధ్యప్రదేశ్‌కు గతేడాది విజయ్ హజారే ట్రోఫీ అందించిన రజత్ పాటిదార్ ఈ జట్టులో లేడు. కెప్టెన్‌గా అతడి స్థానాన్ని వెంకటేశ్ అయ్యర్ భర్తీ చేశాడు. ఇక ఈ ఇద్దరు ఆర్సీబీ బాయ్స్‌తో పాటు జట్టులో కొత్తగా చేరిన మరో మధ్యప్రదేశ్ ఆటగాడు మంగేశ్ యాదవ్ కూడా దేశీ వన్డే టోర్నీ ఆడబోతున్నాడు. కాగా పాటిదార్ గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో కోలుకున్న అతడు భారత క్రికెట్ నియంత్రణ మండలి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ కూడా పొందాడు.

# స్పోర్ట్స్

## వరల్డ్‌కప్ కోసం కెప్టెన్‌పై వేటు.. 25 మందితో శ్రీలంక స్క్వాడ్..!




టీ20 ప్రపంచకప్ కోసం సమీపిస్తున్న వేళ శ్రీలంక సెలెక్టర్లు కెప్టెన్ చరిత అలసంకకు బిగ్ షాకిచ్చారు. స్వదేశంలో జరుగబోయే మెగా టోర్నీలో లంకను నడిపించాలనుకున్న అతడికి చెక్ పెడుతూ.. మాజీ సారథి దసున్ శనకకు మళ్లీ పగ్గాలు అప్పగించారు. ఇటీవల కాలంలో పేలవ ప్రదర్శనకు అలసంక భారీ మూల్యం చెల్లించుకోగా.. అనుభవజ్ఞుడైన శనకపై విశ్వాంసం ఉంచారు. ప్రపంచకప్ సన్నద్ధతలో భాగంగా స్వదేశంలో పాకిస్థాన్, ఇంగ్లండ్ సిరీస్‌ల కోసం శుక్రవారం 25 మందితో కూడిన ప్రీ- స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. ఇందులో అసలంక కూడా ఉన్నాడు.

మరో రెండు నెలల్లో భారత్, శ్రీలంక టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమోదయ విక్రమసింఘే నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ అలసంక ఫామ్‌లేమిని ఎత్తిచూపుతూ వేటు వేసింది. మూడు పొట్టి ప్రపంచకప్‌లు ఆడిన అనుభవమున్న శనకను కెప్టెన్‌గా నియమించారు. 'ఆల్‌రౌండర్‌గా శనక పాత్ర కీలకమైనది. దీర్ఘకాలికంలో సారథిగా అసలంకను అనుకున్నాం. అయితే.. ఇటీవల కాలంలో అతడు ఫామ్ కోల్పోయాడు. ఇకపై కెప్టెన్సీ ఒత్తిడి లేనందున అలసంక త్వరలోనే టచ్‌లోకి వస్తాడని అనుకుంటున్నా' అని విక్రమసింఘే తెలిపాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా ప్రపంచకప్ షురూ కానుంది. శ్రీలంక స్క్వాడ్ : దసున్ శనక(కెప్టెన్), పథుమ్ నిశాంక, కుశాల్ మెండిస్, కమిల్ మిశ్రా, కుశాల్ పెరీరా, ధనుంజయ డిసిల్వా, నిరోషన్ డిక్‌వెల్లా, జనిత్ లియనగే, చరిత అసలంక, కమిందు మెండిస్, పవన్ రత్ననాయకే, శహాన్ అరచ్చిగే, హసరంగ, దునిత్ వెల్లలాగే, మిలాన్ రత్ననాయకే, నువాన్ తుషార, ఇషాన్ మలింగ, చమీర, ప్రమోద్ మదుషాన్, మథీశ పథిరన, దిల్షాన్ మధుశనక, మహీశ్ థీక్షణ, దుషాన్ హేమంత, విజయకాంత్ వైషాక్, త్రవీన్ మధ్యూ.




## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీజర్ రిలీజ్.. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాక్

మాస్ మహారాజ్ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు పేరున్న దర్శకుడు కిశోర్ తిరుమల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, సినిమా మొత్తం ఎంటర్‌టైన్‌మెంట్‌పై గట్టి ఫోకస్ పెట్టినట్లు ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ చెబుతోంది.ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, పాటలు రిలీజ్ అయి పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేయగా, ఇది సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. టీజర్ చూస్తే, రవితేజ క్యారెక్టర్ చుట్టూ తిరిగే ఫుల్ టెన్షన్ కామెడీకి సినిమా సిద్ధమవుతోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. టీజర్‌లో హీరోకు భార్య ఉండగానే మరో అమ్మాయి జీవితంలోకి రావడం, ఒకరికి తెలియకుండా మరొకరితో ఎలా వ్యవహరించాల్సి వస్తుందో, ఆ క్రమంలో హీరో ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడో సరదాగా చూపించారు. ఒక చిన్న పొరపాటు నుంచి మొదలయ్యే పరిస్థితులు ఎలా పెద్ద సమస్యలుగా మారతాయన్న పాత సూపర్ హిట్ ఫార్ములాను, రవితేజ స్టైల్ కామెడీ టైమింగ్‌తో కొత్తగా ప్రెజెంట్ చేసినట్లు టీజర్‌లో కనిపిస్తోంది. డబుల్ రోల్ టెన్షన్, అపార్థాలు, దాచిపెట్టే ప్రయత్నాలు, అనుకోని ట్విస్టులతో సినిమా మొత్తం నవ్వులు పూయించబోతుందన్న హింట్ టీజర్ ఇస్తోంది. రవితేజ ఎనర్జీ, కామెడీ టైమింగ్ మరోసారి ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవబోతుందని అభిమానులు అంటున్నారు. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ పాత్రలు కూడా కథలో కీలకంగా ఉండబోతున్నాయని, ఇద్దరి మధ్య హీరో ఇరుక్కునే సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఎంటర్‌టైన్ చేస్తాయని టీజర్ ద్వారా అర్థమవుతోంది. కిశోర్ తిరుమల గతంలో తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామాలు, రిలేషన్‌షిప్ ఆధారిత కథల అనుభవం ఈ సినిమాకు అదనపు ప్లస్‌గా మారనుంది. సినిమా టెక్నికల్ అంశాల పరంగా కూడా మంచి క్వాలిటీ కనిపిస్తోంది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఎడిటింగ్, విజువల్స్ అన్నీ టీజర్‌లో బాగానే వర్క్ అయ్యాయి. ముఖ్యంగా కామెడీ సీన్స్‌కు సరైన పేస్ సెట్ చేసిన విధానం సినిమాపై అంచనాలు పెంచుతోంది.'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాను మేకర్స్ సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల చేయనున్నారు. పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ టెన్షన్ కామెడీ ఎంటర్‌టైనర్, రవితేజ కెరీర్‌లో మరో హిట్‌గా నిలుస్తుందేమో చూడాలి.

## ప్రైవేట్ జెట్లలోనే ప్రభాస్ ప్రయాణం.. ఎందుకో తెలుసా..?

బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు నటీనటులు అత్యంత విలాసవంతమైన జీవనశైలిని గడుపుతూ ఉంటారని తెలిసిదే.. వారు "రాజులా జీవించడం" అనే పదబంధానికి నిజంగా ప్రాణం పోసుకుంటారు. వారికి సంబంధించిన ఖరీదైన ఆస్తులు తరచుగా మనల్ని ఆశ్చర్యపరుస్తాయి. కనీసం ఒక్కసారైనా సరే విమానంలో ప్రయాణించాలనే కోరిక ప్రతి సామాన్యుడిలో ఉంటుంది. కానీ, సినిమా నటీనటులకు సొంతంగానే కోట్ల విలువైన ప్రైవేట్ జెట్‌లు కూడా ఉన్నాయి. చిరంజీవి, నాగార్జున, అల్లు అర్జున్, ప్రభాస్, నయనతార వంటి వారికి లగ్జరీ జెట్‌లు ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ వీరందరూ ఒక్కోసారి పబ్లిక్ విమానంలోనే ప్రయాణం చేస్తుంటారు. కానీ, ప్రభాస్ మాత్రం ఎప్పుడు కూడా ప్రైవేట్ జెట్లలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. అందుకు సంబంధించి కారణాలు కూడా ఉన్నాయి. ప్రభాస్ వాణిజ్య విమానాల్లో కాకుండా ప్రైవేట్ జెట్లలో మాత్రమే ప్రయాణించడానికి ఇష్టపడతారని సోషల్‌మీడియాలో చర్చ జరుగుతూనే ఉంటుంది. ఈ అంశంలో కొందరు తనని తప్పుగా కూడా అనుకుంటూ ఉంటారు. ఇటీవల, ఒక నిర్మాతను ప్రభాస్ తన టీమ్ కోసం ఖూూకి ప్రైవేట్ జెట్ బుక్ చేయమని అడిగినట్లు వార్తలు వచ్చాయి. అనేక కారణాలు ఊహాగానాలు వచ్చినప్పటికీ, మరికొందరు కొన్ని ప్రధాన అంశాలను తెలిపారు. ప్రభాస్ ఎప్పుడు కూడా ఇతరుల నుంచి ఏదీ ఆశించరు. తన వ్యక్తిగత ప్రయాణాలు ఉంటే అందుకు కావాల్సిన డబ్బు తనే సమకూర్చుకుంటారు. సినిమాకు సంబంధించి ఏదైనా షెడ్యూల్ ఉంటే ఆయా నిర్మాతలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. అంతేకానీ నిర్మాతల చేత అవసరం లేని ఖర్చులు పెట్టించరు అనే మంచి పేరు తనకు ఉంది.

ప్రభాస్ చేతిలో ప్రస్తుతం స్పిరిట్, రాజాసాబ్, సలార్2, కల్కి2 వంటి భారీ చిత్రాలు ఉన్నాయి. అయితే, ఒక్కో చిత్రంలో ఒక్కో గెటప్‌లో ఆయన కనిపించనున్నారు. ఈ కారణం వల్లే తన లుక్‌ను బహిరంగంగా వెల్లడించకూడదని మేకర్స్ సూచిస్తారు. యాదృచ్ఛికంగా పబ్లిక్‌లో ఆయన కనిపిస్తే అతని లుక్‌ను లీక్ చేసి వైరల్ చేస్తారు. గతంలో ఆది పురుష్ విడుదలకు ముందు ప్రభాస్ బహిరంగ ప్రదేశంలో కనిపించగానే కొందరు ఫోటోలు తీసి వైరల్ చేశారు. దీంతో జాతీయ స్థాయి ట్రోలింగ్‌కు దారితీసిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి వాటిని నివారించడానికి, వాణిజ్య విమానాల్లో ప్రయాణం చేసేందుకు ఆయన ఇష్టపడరని సమాచారం. వాస్తవంగా ప్రభాస్ జీవనశైలి ఇతర హీరోలకు భిన్నంగా ఉంటుంది. ఉదార స్వభావంతో పలు సందర్భాల్లో భారీగా విరాళాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎలాంటి విషయంలోనైనా సరే పూర్తిగా రాజీ పడకుండా జీవిస్తారు.






## ధర్మేంద్ర చివరి చిత్రం.. 'ఇక్కీస్' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ లెజెండ్ ధర్మేంద్ర ఆఖరి చిత్రం 'ఇక్కీస్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. చిన్న వయసులోనే దేశ అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్రను అందుకున్న వీరుడు, సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'ఇక్కీస్' ఈ బయోపిక్‌లో అరుణ్ ఖేతర్‌పాల్ పాత్రలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నంద నటిస్తుండగా.. దివంగత నటుడు ధర్మేంద్ర, పాతల్ లోక్ నటుడు జైదీప్ అహ్లావత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అంధాధున్' ఫేం దర్శకుడు శ్రీరామ్ రాఘవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం మొదట డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అవతార్, ధురంధర్ చిత్రాల వలన వాయిదా పడింది. అయితే ఇప్పుడు ఇదే సినిమాను జనవరి 01 న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం నాటి వాస్తవ సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించనుంది.

## ఆమిర్ ఖాన్ నిర్మాణంలో క్రేజీ స్పై కామెడీ.. వీర్ దాస్ 'హ్యాపీ పటేల్' ట్రైలర్ చూశారా?"

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న క్రేజీ మూవీ 'హ్యాపీ పటేల్: ఖతర్నాక్ జాసూస్' ఈ సినిమాకు ప్రముఖ స్టాండప్ కమెడియన్ వీర్ దాస్ దర్శకత్వం వహించడంతో పాటు ప్రధన పాత్రలో నటిస్తున్నాడు. 'ఢిల్లీ బెల్లీ' తర్వాత ఆమిర్ ఖాన్ వీర్ దాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు దీనిపై ఎంతో ఆసక్తిగా ఉన్నారు.. ఈ చిత్రం జనవరి 16న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అమెరికాలో ఉన్న ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన జీవితంలో అనుకోకుండా గూఢచారిగా మారాల్సి వస్తే ఎదురయ్యే పరిణామాలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ట్రైలర్ ఆద్యంతం వీర్ దాస్ మార్క్ కామెడీతో, యాక్షన్ సీక్వెన్స్‌లతో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఆమిర్ ఖాన్ మార్క్ ప్రమోషన్ స్ట్రాటజీ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో వీర్ దాస్‌తో పాటు మోనా సింగ్, మిథిలా పాల్కర్, షరీబ్ హాష్మీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా చాలా కాలం తర్వాత ఇమ్రాన్ ఖాన్ వెండితెరపై కనిపించబోతుండడం విశేషం.



## లులూ మాల్ ఘటన తర్వాత హాట్ టాపిక్‌గా మారిన నిధి.. పాత వీడియో వైరల్

నిధి అగర్వాల్‌డ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.

పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది "రాక్షసి లాంటిదని" పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే ఆమె లూలు మాల్ ఈవెంట్‌కు హాజరైన విషయం తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో సెలబ్రిటీ ఈవెంట్లలో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మహిళా నటులు ఎదుర్కొనే ఇబ్బందులపై సమాజం మరింత సున్నితంగా స్పందించాల్సిన అవసరం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



## 'పుష్ప 2' రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్'.. నెట్‌ఫ్లిక్స్‌తో భారీ ఓటీటీ డీల్!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్‌లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ (దాదాపు రూ. 275 కోట్లు) కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.